నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 332 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 19 బుధవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## భూ సర్వే బలవంతంగాచేసిరైతులను ఇబ్బందులు పెట్టొద్దు

- ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించాలి
- రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పోరాటం
- చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల స్పష్టం



నారాయణపేట,ఫిబ్రవరి 18, ( నగర నిజం ):నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రభుత్వ అధికారులు భూ సర్వే బలవంతం చేసి రైతులను ఇబ్బందులు పెట్టి రైతులకు అన్యాయం చేస్తే వారికి తరపున తమ పార్టీ పోరాటం చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మండల అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు స్పష్టం చేశారు మంగళవారము మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ముందు సమాచారం లేకుండా వారి పొలాల్లో సర్వే చేయడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు అధికారులు సర్వే చేసే ముందు రైతులకు అవగాహన కల్పించి వారికి నోటీసులు ఇచ్చి సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని కాట్రుపల్లి ఎర్నాంగనపల్లి టేకులపల్లి కాచువార్ గ్రామాలకు చెందిన వందలాదిమంది రైతులు గత ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకున్న తమ విలువైన భూములు పోయాయని ఆందోళనలో ఉన్నారని వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని వారు తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులకు భరోసా కల్పించాల్సిన ఈ ప్రభుత్వ అధికారులు పోలీసులను కాపలాగా పెట్టుకొని భూ సర్వే చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు అదేవిధంగా రైతులకు ఏ జీవో ప్రకారం గా ఎంత నష్టపరిహారం ఎకరానికి ఇస్తున్నారని విషయాన్ని ముందే అధికారులు రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని వారు కోరారు చిన్న గోపులాపూర్ దగ్గర ఉన్న పంప్ హౌస్ సామర్థ్యాన్ని పెంచి నారాయణపేట కొడంగలు ప్రాజెక్టుకు నీళ్లు తరలించాల్సిన అవసరం ఉండగా అలాంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టడం లేదని అనుమానాలను వారు వ్యక్తం చేశారు నిజంగా ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్నటువంటి పంప్ హౌస్ మోటార్లను మరియు కాలువల నిర్మాణాన్ని సామర్థ్యాన్ని సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు ఈ పంప్ హౌస్ లో ఉన్న మోటార్ల సామర్థ్యాన్ని కాలువల సామర్థ్యాన్ని విస్తరించకపోతే ఎన్నో సంవత్సరాల కెళ్ళి నీళ్లు తీసుకుని సాగు చేసుకుంటున్నటువంటి సంగమండ బూత్పూరు రిజర్వాయర్ కింద ఉన్న రైతులకు నష్టం జరిగే ప్రమాదంఉన్నాయని వారు తెలిపారు అంతేకాకుండా మక్తల్ నియోజకవర్గం పరిధి వరకు ఓపెన్ కెనాల్ ద్వారా నీళ్లను తీసుకువెళ్లినట్లయితే ఈ ప్రాంత రైతులకు కొంత మేలు జరుగుతుందని వారు తెలిపారు గ్రావిటీ కెనాల్ ద్వారా తీసుకువెళ్తే బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని రైతుల పక్షాన నిలబడుతుంది అని వారు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే బలవంతం చేయకుండా పై విషయాలపైన పునరాలోచన చేసి ఈ ప్రాంత రైతులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పారు ఒకవేళ తమ వైఖరిని మార్చుకోకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వారికి సంపూర్ణ మద్దతు తెలిపి ఈ వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాట్రపల్లి ఎర్నాంపల్లి టేకులపల్లి కాచి వారు మంతనుకోడు గ్రామాలకు చెందిన రైతులు రామకృష్ణారెడ్డి సుదర్శన్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి అశోక్ రెడ్డి, శ్రావణ్ కుమారు నరసింహులు కురువ మల్లేష్ మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేను మొగిలప్ప జగ్గాలి రాములు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చందాపురం అశోక్ కుమార్ గౌడ్ రఘు జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట బిజెపి అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన కొండయ్య



నారాయణపేట,ఫిబ్రవరి 18, (నగరనిజం ): నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్ష పదవి కోసం మక్తల్ పట్టణానికి చెందిన బి. కొండయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి కి మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పేట బిజెపి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన కొండయ్య బిజెపిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మక్తల్ ఎంపీపీగా పనిచేశారు.బాల్యం నుండి స్వయంసేవకుగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు 1986 నుండి 1995 వరకు పత్రిక విలేకరిగా పనిచేశారు.1995లో మక్తల్ ఎంపీటీసీ నాలుగవ స్థానం నుండి పోటీ చేసి గెలుపొందారు. మరొకసారి మక్తల్ ఒకటి స్థానం నుండి ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొంది మక్తల్ ఎంపిపి పీఠం కైవాసం చేసుకుని ఎంపీపీ గా పని చేశారు.జెడ్పిటిసి మెంబర్, గా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. మక్తల్ నియోజకవర్గం లో పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషిచేసి మొదటిసారి మక్తల్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకోవడంలో సఫలీకృతమై అధిష్టానం మెప్పు పొందారు. మక్తల్ నియోజకవర్గం లో 18 ఎంపీటీసీ స్థానాలు 25 మంది సర్పంచులు 15 మంది సింగల్ విండో డైరెక్టర్లు అనేక మంది ఉపసర్పంచ్లు గెలవడం కోసం నిరంతరం శ్రమించిన కొండయ్య కు పార్టీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కొండయ్య విలేకరులకు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి కొండయ్య ప్రస్తుతం కొనసాగుతున్నారు. వెనుకబడిన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకుకార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న తమ నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. కొండయ్య సేవలను బిజెపి అధిష్టానం గుర్తించి నారాయణపేట జిల్లా అధ్యక్షులు పదవి కి అన్ని అర్హతలు ఉన్నా తమ నాయకుడిని ఎన్నుకుంటే నారాయణపేట జిల్లాలో పార్టీకి వన్నె తీసుకువస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## మగ్గం నగర్ నుండి హెచ్ఎంటి రోడ్డుకు లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని వినతి




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18,( నగర నిజం): జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ సబ్ స్టేషన్ పక్కనుండి హెచ్ఎంటి పైప్ లైన్ రోడ్డు వరకు లింక్ రోడ్డు పొడిగించాలని దీనివలన లింకు రోడ్డుల వలన ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. కోలన్ హనుమంత్ రెడ్డి. ఆధ్వర్యంలో రోడ్డును ఏర్పాటు చేయాలని గాజులరామారం ఉప కమిషనర్. మల్లయ్య. కు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ. గూడా ఐలయ్య గౌడ్.మంగళవారం వినతి పత్రం అందజేశారు అనంతరం స్పందించిన డిసి సర్వే జరిపి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

## క్యాన్సర్ బాధితురాలికి ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 18,( నగర్ నిజం ప్రతినిధి ):చింతకాని మండలం,రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పోలిశెట్టి.సుగుణ గత మూడు సంవత్సరాల నుండి క్యాన్సర్ తో బాధపడుతూ ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఇరవై లక్షల రూపాయలు ఖర్చు అయినాయి మరల గత మూడు నెలల నుంచి క్యాన్సర్ తీవ్రతరం కావడంతో హైదరాబాద్ లోని బస్వతారకం క్యాన్సర్ ఆస్పత్రి లో చికిత్స చేయించుకుంటున్నారు డాక్టర్ లు ట్రీట్మెంట్ మొత్తానికి యాభై లక్షల వరకు ఖర్చవుతుందన్నారు ఆ నిరుపేద కుటుంబం గతంలో ఉన్న ఇల్లు కూడా అమ్ముకొని ట్రీట్మెంట్ చేయించినారు ప్రస్తుతం ఆ నిరుపేద కుటుంబం డబ్బులు లేక మెరుగైన ట్రీట్మెంట్ కూడా చేయించుకోలేకపోతున్నారు చికిత్స నిమిత్తం ఎవరైనా దాతలు ఉంటే స్పందించి ఆర్థికంగా సహకరించాలని నిండు ప్రాణాన్ని కాపాడాలని వేడుకున్నారు.ఈ విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ తక్షణమే స్పందించి తన వంతు సహాయంగా ముప్పై వేల రూపాయలు ఆ నిరుపేద కుటుంబానికి వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి సహాయం చేయాలని సురేష్ నాయక్ కోరారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి సత్తార్ తదితరులు పాల్గొన్నారు

## భాగ్యరథి డిగ్రీ కాలేజ్, లో రక్తదాన శిబిరం





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18,( నగర నిజం):ఎలియాస్ మేనేజ్మెంట్ కన్సల్టింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ స్టేట్ బ్రాంచ్ సహకారంతో భాగ్యరథి డిగ్రీ కాలేజ్, కుత్బుల్లాపూర్‌లో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు ప్రాణాలను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది,50 మందికి పైగా రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది రక్తదానం ప్రక్రియను అన్ని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ డా. కె. పిచ్చి రెడ్డి మాట్లాడుతూ,రక్తదానం అత్యంత స్వచ్ఛమైన మానవ సేవా కార్యక్రమం. యువ దాతలను చైతన్యపరచిన భాగ్యరాధి డిగ్రీ కాలేజ్, ఎలియాస్ మేనేజ్మెంట్ కన్సల్టింగ్ సంస్థలకు కృతజ్ఞతలు. రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను రక్షించవచ్చు.భాగ్యరధి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ చల్లా గోవింద రెడ్డి శిబిరంలో పాల్గొని,మా విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా రక్తదానం చేయడం మా కాలేజీకి గర్వకారణం. ఈ శిబిరం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.” అని అభిప్రాయపడ్డారు భాగ్యరధి డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు యువతలో సేవా భావాన్ని పెంపొందించడానికి ఎంతో సహాయపడతాయి. రక్తదానం అనేది ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడే గొప్ప పరిణామం. మా కాలేజీ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షణీయమైన విషయం. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలను మా కాలేజీలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం.” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. డైరెక్టర్ నెవలి వెంకట్ రెడ్డి, కూచిపూడి రామకృష్ణ, గంధం రమేశ్ బాబు పాల్గొని, రక్తదాతల సేవా భావాన్ని ప్రశంసించారు.

- **ఎలియాస్ మేనేజ్మెంట్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ సబ్బర్ తౌసీఫ్ మాట్లాడుతూ,**

ఇది కేవలం ప్రారంభం మాత్రమే. రాబోయే వారాల్లో కుత్బుల్లాపూర్‌లో మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఎక్కువ మందిని రక్తదానానికి ప్రేరేపించడం మా లక్ష్యం.” అని తెలిపారు.ఈ శిబిర విజయవంతం కావడంతో ఎలియాస్ మేనేజ్మెంట్ కన్సల్టింగ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యంలో మరిన్ని కాలేజీలు, కార్పొరేట్ సంస్థలు, స్కిల్లింగ్ సెంటర్లు వంటి ప్రదేశాల్లో రక్తదాన కార్యక్రమాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అని అన్నారు.

## 2లక్షల ఎల్ఓసి అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ఫిబ్రవరి 18,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన డి. వంశీకుమార్ %o/శీ% దొబ్బలి అంజన్ కుమార్ అనారోగ్యంతో హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికలో చికిత్స పొందుతున్నాడు.ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చులకోసం సహాయం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు.

## నర్సాపూర్,శివంపేట్ పోలిస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.




మెదక్ బ్యూరో /నగర నిజం:పోలీస్ స్టేషన్ల పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలి తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలుఅంకితభావంతో విదులు నిర్వర్తించాలి కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలిబాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలిజిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ నర్సాపూర్, శివంపేట్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ లు జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ కి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల కు చేరుకున్న జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగ కృష్ణ నర్సాపూర్ ఎస్ఐ శ్రీ.లింగం , శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి ,పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలు లక్ష్మీ కున్యాయం చేకూర్చాలి

- **వీర నారి మణుల ఆశయ సాధన సమితి డిమాండ్**

ద



ఖమ్మం ఫిబ్రవరి 18 : ( నగర నిజం ప్రతినిధి ):బాధిత మహిళ పందుల లక్ష్మి కు న్యాయం చేకూర్చాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఈ మేరకు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి జిల్లా కార్యదర్శి స్పందన డిమాండ్ చేస్తూ మాట్లాడారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో కిరణా షాపు నడుపుకుంటున్న లక్ష్మీను పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీకే చెందిన మాజీ సర్పంచ్ కాంపాటి లలిత సోదరుడు సంగపంగా నరసింహారావు ప్రలోభ పర్చి , శ్రీశైలంలో వివాహం సైతం చేసుకొని మోసం చేశాడని ఆరోపించారు. అప్పటికే వివాహమైన ఆమెకు కుమార్తె ఒక కుమారుడు ఉన్నారని , ఈ కారణంగా లక్ష్మి భర్త ప్రసాద్ లక్ష్మి ను వదిలి వేశాడని తెలిపారు. జరిగిన ఘటనలతో లక్ష్మి జీవితం చిన్న భిన్నం అయిపోయిందని , ఈ విషయంలో ఆమెకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. వివాహం చేసుకోవడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకుంటానని ఇల్లు కట్టిస్తానని తన రెండో భార్యగా ఏలుకుంటానని చెప్పి , ప్రలోభాపర్చి లొంగదీసుకున్న నరసింహారావు తో తన వివాహాన్ని చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆమె భవిష్య జీవితం అంధకారం అవుతుందని , ఆమెతో పాటు ఆమె పిల్లల జీవితాలు కూడా దెబ్బ తింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన న్యాయం కల్పించాల్సిన బాధ్యత , బాధితు రాలిని ఆదుకోవాల్సిన నైతిక ధర్మం పెద్దలపై ఉందని పేర్కొన్నారు. బాధిత మహిళ ఆమె పిల్లల జీవితాలను , వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని , సత్వరమే తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు ప్రకటించారు. బాధిత మహిళ లక్ష్మి మాట్లాడుతూ తనను ప్రలోభ పర్చి , వివాహం చేసుకున్న నరసింహారావు తనను భార్యగా స్వీకరించాలని , తనను పోషించాలని డిమాండ్ చేశారు. ఇదంతా మాజీ సర్పంచ్ లలిత , ఆమె భర్త రవి సైతం తెలుసు , తాను ఈ విషయం లో తనకు న్యాయం చేయాలని కోరగా వాడు నన్ను బెదిరించాలని , హత్య చేస్తామని హెచ్చరించారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పోలీస్ స్టేషన్ లో కేసు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. తనకు న్యాయం చేయని పక్షంలో అతనిపై కేసు నమోదు చేసి , శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షురాలు జ్యోతి సహాయ కార్యదర్శి త్రివేణి జిల్లా కమిటీ సభ్యులు కవిత, సరిత, విజయ, సుశీల బాయి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం 18 ఫిబ్రవరి-2025.మంగళ వారం పాపన్న పేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు ముం దుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో అప్పలనరసింహాపురం గ్రామం


- ఎంఎల్సి తీన్మార్ మల్లన్న స్పందించాలని గ్రామస్థుల అభ్యర్థన
- కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అధికారులు





ఖమ్మం :ఫిబ్రవరి 18,( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామంలో గత పదేళ్లుగా కొనసాగుతున్న భద్రాద్రి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ మరియు ఫార్మాస్యూటికల్ కంపెనీ వల్ల గ్రామస్థులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద ఎత్తున బయలుదేరి వినతిపత్రం సమర్పించారు.గ్రామస్థుల ఫిర్యాదులపై ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందిస్తూ, స్థానిక రెవెన్యూ, వ్యవసాయ, వైద్య శాఖ అధికారులను పంపి కాలుష్య ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు గ్రామంలో పరిశ్రమల కారణంగా కాలుష్యం ప్రభావితమైన పొలాలను, నీటిని, అక్కడి వాతావరణాన్ని పరిశీలించారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, పరిశ్రమల వల్ల కాలుష్యం అధికంగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బోర్‌వెల్ నీటిని నమూనాలుగా సేకరించి పరీక్షల నిమిత్తం వరంగల్ ల్యాబ్‌కు పంపనున్నట్లు తెలిపారు. పరిశీలన అనంతరం అధికారిక నివేదికను ముఖ్య అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థులు తెలంగాణ ఎంఎల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)కు వారి ఆవేదన వీడియో ద్వార సమస్యను వివరించారు. గ్రామంలో నీటి కాలుష్యం పెరిగి, ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పిల్లలు, వృద్ధులు అనేక రకాల రోగాలతో బాధపడుతుండటంతో తక్షణ చర్యలు తీసుకోవాలని మల్లన్నను కోరారు. వందల ఎకరాల వ్యవసాయ భూమి కాలుష్యానికి బలైపోతోందని దీనిపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. లేకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్ మాణిక్ రావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు వ్యవసాయ అధికారి ఎం. రాధ వ్యవసాయ విస్తరణ అధికారి ఈశ్వరి, వైద్యాధికారులు వెంకటరమణ యాదవ్ ఎన్ శ్రీనివాస్ రైతులు గ్రామస్థులు జిడుగు శ్రీనివాస రావు రమేష లక్ష్మిని నారాయణ వెంకటనారాయణ జిడుగు అంజి బాబు పిచ్చయ్య యలగాల రాంబాబు భూషయ్య, కృష్ణకుమారి ఉషారాణి ఎనికే రామారావు మొదలగు రైతులు, ప్రజలు పాల్గొన్నారు

## బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బీసీ సంఘాల మద్దతు



కరీంనగర్ ఫిబ్రవరి 18 (నగర నిజం న్యూస్ )ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బీసీ సంఘాల మద్దతు ఇప్పటికే బీసీ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలిపిన విషయం తెలిసిందే తాజాగా బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈరోజు కరీంనగర్ లో మల్క కొమరయ్యను కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్లీన్ ఇమేజ్ ఉన్నటువంటి మచ్చలేని మనిషి మల్లె పువ్వు లాంటి మనసున్న మల్క కొమరన్నను మనం ఈసారి గెలిపించుకుంటే చట్టసభలకు పంపిస్తే బీసీ వాదం బలపడుతుందని కొమరన్న గెలిస్తే బీసీలందరు గెలిచినట్టే అని తద్వారా బీసీల రాజ్యాధికారం త్వరలో వస్తుందని 2028 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ అని కచ్చితంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాజకీయాలకు సంఘాలకు అతీతంగా మల్క కొమరన్నకు మద్దతు తెలిపితే బీసీ బిడ్డ చట్టసభల్లో పోతే మన బీసీల సమస్యలు గానీ అటు ఉపాధ్యాయుల సమస్యలు గాని బలంగా వినిపించే అవకాశం ఉందని ప్రశ్నించే గొంతుక మన మల్క కొమరన్న అని మన బీసీలు ఈసారి అవకాశం ఇవ్వాలని అలా కాకుండా వంగ మహేందర్ రెడ్డిని గెలిపిస్తే బీసీ వాదం బలం కోల్పోతుందని అతని గెలిస్తే మళ్ళీ అధికార పార్టీ లోకి వెళ్తాడని ప్రశ్నించే గొంతుక కాదని అలా జరగకుండా ఉండాలంటే బీసీలంతా ఐక్యమై కొమరన్నకు బాడీ మెజార్టీ ఇచ్చి చట్టసభలకు పంపాలని బీసీ లందరికీ విజ్ఞప్తి చేశారు. అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ రోజురోజుకి తనకు మద్దతు పెరుగుతుందని పిఆర్టియును నమ్మే పరిస్థితి ఇప్పుడు లేదని ఎందుకంటే దాంట్లోనే నాలుగైదు వర్గాలు అయ్యాయని తాజాగా బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తన బృందంతో కలిసి నాకు మద్దతివ్వడం చాలా సంతోషకరమని ఖచ్చితంగా మీ నమ్మకాన్ని వమ్ము చేయనని నాకు అవకాశం కల్పించి చట్టసభకు పంపిస్తే మీ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తానని మీకు నిత్యం అందుబాటులో ఉంటానని తనకు మద్దతు ప్రకటించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు .

## మతపరమైన పండుగల సమయంలో హిందువులకు రాయితీలను ఎందుకు కల్పించరు

- రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి అధికార ప్రతినిధిఎన్ వి సుభాష్



హైదరాబాద్‌ఫిబ్రవరి 18 (నగరనిజం న్యూ స్): రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు చేసేందుకు ముస్లిం సామాజికవర్గానికి చెందినవారు గంట ముందుగా విధులకు వెళ్లేందుకు అనుమతిస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (జీఓ)పై రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తీవ్ర విమర్శలు చేశారు.”ఇది శాంతింపజేయడం కాకపోతే, అప్పుడు ఏమిటి?” బీజేపీ అన్ని మతాలను గౌరవిస్తుందని, సుహృద్భావ సంకేతాలను స్వాగతిస్తున్నప్పటికీ, అటువంటి అధికారాలను అన్ని వర్గాలకు సమానంగా అందించాలని సుభాష్ ఉద్ఘాటించారు. “క్రైస్తవులు మరియు ఇతరుల మాదిరిగానే హిందువులు మతపరమైన పండుగల సమయంలో ఉపవాసాలను పాటిస్తారు. ప్రభుత్వం ఇలాంటి రాయితీలను వారికి ఎందుకు అందించదు అని అదే ప్రభుత్వం దీపావళి బాణాసంచాపై కఠినమైన ఆంక్షలను అమలు చేస్తుందని మరియు దసరా సమయంలో గణేష్ చతుర్థి మరియు కాళీ పూజ పండగలపై అధిక నిబంధనలను విధిస్తుందని ఎత్తి చూపుతూ, సెక్యులర్ పార్టీలు అని పిలవబడేవి ద్వంద్వ ప్రమాణాలతో ఉన్నాయని సుభాష్ ఆరోపించారు. “ఇటువంటి ఎంపిక అనుకూలత ఆమోదయోగ్యం కాదు,” అతను నొక్కి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ విభజన విధానాలను ఖండిస్తూ, సంక్షేమ పథకాలు పక్షపాతం లేకుండా పౌరులందరికీ ప్రయోజనం చేకూర్చేలా సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ సూత్రాలను అనుసరించే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనతో పోల్చుకుంటే “తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడ అందరినీ కలుపుకొని పోయేది కాదు అన్నది స్పష్టమవుతుందన్నారు. ఇది ఓటు బ్యాంకు రాజకీయాలకు సంబంధించినది’ అని ఇలాంటి వివక్షాపూరిత విధానాలను బీజేపీ వ్యతిరేకిస్తూనే ఉంటుంది. ఎండగాడుతుందన్నారు.

## శ్రీరేణుక మాత 31 వ వార్షికోత్సవలలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం (ప్రతినిధి) ఫిబ్రవరి 18. మెదక్ పట్టణంలో పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 31 వ వార్షిక ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలపై రేణుక మాత అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మంగ. రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, నాయకులు గడ్డమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కులగణన పేరిట రాజకీయ గణన చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నగరనిజం న్యూస్ ) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరిట రాజకీయ గణన చేస్తోందని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. 1931లో బ్రిటీష్ హయాంలో బీసీల సంఖ్య 52% గా ఉండేది. ఇప్పుడు బీహార్ కుల గణనలో 63%గా ఉంది.మండల్ కమిషన్ ద్వారా దేశం మొత్తంలో సాంపిల్ సర్వే చేసినప్పుడు బీసీల సంఖ్య 53 శాతంగా ఉంది.మొన్న బిహార్ రాష్ట్రంలో కులగణన చేసినప్పుడు అందులో బీసీల సంఖ్య 63 శాతంగా ఉంది.తెలంగాణలో బీసీల సంఖ్య తగ్గించి, వారిని రాజకీయంగా దెబ్బ కొట్టే కుట్ర జరుగుతోందన్నారు. బిజెపి పార్టీ కార్యాలయం మెడియా సమావేశం లో మాట్లాడుతూ మున్నూరు కాపులు 12 లక్షల మంది మాత్రమే ఉన్నారా? గౌడ్ సామాజిక వర్గం సంఖ్య 23 లక్షల నుంచి 16 లక్షలకు తగ్గిందా అని ప్రశ్నించారు. గొల్లకురుమల సంఖ్యను 18 లక్షలకు కుదించారు.రజకులు, వడ్డెర కులస్తుల సంఖ్యను తక్కువగా చూపించి, బీసీల సంఖ్యను తగ్గించడానికి కుట్ర చేస్తున్నారు.ముస్లింలను కొత్తగా బీసీలుగా ప్రకటించి, బీసీలకు రావాల్సిన హక్కులను, రిజర్వేషన్లను హరిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదనను నెహ్రూ తిరస్కరించారు.ఇందిరా గాంధీ హయాంలో బీసీ కమిషన్ ఏర్పాటుపై ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా పట్టించుకోలేదు.రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ అమలును వ్యతిరేకించారు.యూపీఏ హయాంలో సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సస్ తీసుకురాలేదు.కాంగ్రెస్ బీసీలను ఎప్పుడూ పట్టించుకోలేదు, బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో 61% మంది కేంద్ర మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందినవారు.తెలంగాణలో ముస్లింలు ఇప్పటికే 24% రిజర్వేషన్లు పొందుతున్నారు.బీసీ-ఈ కింద 4%, బీసీ-బీ కింద విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయి.మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అనేకసార్లు స్పష్టం చేసిన విషయాన్ని ఈసందర్భంగా బూర నర్సయియహ గౌడ్ గుర్తు చేశారు.మోదీ ప్రభుత్వం 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చింది. అందులో ముస్లింలు కూడా ఉన్నారు.రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ గారిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి.బీసీలను చులకన చేసి మాట్లాడడం ఆపాలి.మోదీ గారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం బీజేపీ సహించదు.తెలంగాణ ప్రజలు ఈ తప్పుడు రాజకీయాలను మన్నించరని హెచ్చరించారు.

## జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శాంతినికేతన్ హైస్కూల్లో మెగా బ్లడ్ గ్రూపింగ్ శిబిరం






హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నగరనిజం న్యూ స్)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బహదూర్ పుర మండలం, దూద్ పల్లి, శాంతినికేతన్ హై స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు మెగా బ్లడ్ గ్రూపింగ్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మాజీ ఎం సి సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్ చొరవతో శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ కే రవిరాయి మరియు హెడ్ మాస్టర్ శశిరేఖ సహాయంతో రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ టెక్నికల్ స్టాఫ్ నవీన్, 500 మంది విద్యార్థిని, విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ టెస్టింగ్ చేసి హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ యొక్క బ్లడ్ గ్రూపింగ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ జూనియర్ రెడ్ క్రాస్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ జగన్నాథం వెంకటేశ్వర్లు మరియు అసిఫ్ నగర్ మండల కన్వీనర్ రవికుమార్, మెడికల్ స్టాప్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ వాలంటీర్ ప్రగతి శాంతినికేతన్ హై స్కూల్ క్లర్క్ ఎస్ వినయ్ కుమార్, పి ఈ టి కె. ప్రమీల మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రూ, 20వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన పోలీస్ అధికారులు




నారాయణపేట, ఫిబ్రవరి 18, (నగరనిజం): నారాయణపేట జిల్లా లోని మక్తల్ లో రూ,20 వేల రూపాయల లంచం తీసుకొని ఏసిపి అధికారులకు పట్టుబడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్నగర్ కు చెందిన సంధ్య వెంకట్ రాములు అనే వ్యక్తి నారాయణపేట జిల్లాలోని మక్తల్ లో శ్రీనిధి ఫైనాన్స్ సొసైటీని ఏర్పాటు చేశారు. సంధ్య వెంకట్రాములు అనే వ్యక్తి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిపి అధికారులకు దొరికిన మక్తల్ సీఐ చంద్రశేఖర్,ఇద్దరు కానిస్టేబులు శివ,నర్సింలను అదుపులోకి తీసుకొని ఏసిపి డిఎస్పి సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



ఫిర్యాదుదారుడు వెంకట్ రాములు

## శ్రీ పెద్దగట్టు గొల్ల గట్టు శ్రీశ్రీ లింగమంతుల జాతరకు ఆతిరథ మహారధులు





సూర్యాపేట ఫిబ్రవరి 18 (నగర నిజం న్యూస్ )శ్రీ పెద్దగట్టు గొల్ల గట్టు శ్రీశ్రీ లింగమంతుల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ జాతరకు బిసి సంఘాలకు చెందిన ఆతిరథ మహారధులు హాజరైనారు. ఒట్టే జానయ్య యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బోడె రామచంద్రయ్య యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, పిల్లి రామరాజు యాదవ్ బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ సూర్యారావు అర్జున్ చంద్రశేఖర్ యాదవ్ భూమన యాదవ్ మేకల రాములు యాదవ్ ఎన్ బాలరాజు యాదవ్ మల్లేష్ యాదవ్ మరియు రాష్ట్ర యాదవ సంఘం నాయకులు మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది. తెలంగాణ యాదవ సమితి అధ్యక్షుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ గొల్ల గట్టు పెద్దగట్టు శ్రీ శ్రీ లింగమంతుల జాతరకు ఒట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఓపెన్ టాప్ జీబులో 100 కార్ల భారీ కాన్వాయ్ తో దారి పొడుగునా భారీ ర్యాలీతో నిత్య ప్రదర్శనలు చేస్తూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించినట్లు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కార్డాన్ సెర్చ్.

- తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో నిర్బంద తనిఖీలు.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: మున్సిపాలిటీ పరిధిలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద పోలీసులు నిర్బంద తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో, 8 ఎస్సైలు. 105 మంది పోలీస్ సిబ్బంది తెల్లవారుజామునుండే ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 92 ద్విచక్ర వాహనాలు, ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల భద్రత కోసమే నిర్బంధ తనిఖీలు చేపట్టినట్టు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని. సైబర్ నిరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు, వాహన తినికిలలో తూప్రాన్ డీఎస్పీ పరిధిలోని సీఐ రంగకృష్ణ,8 మంది ఎస్సైలు శివనందం, సుభాష్ గౌడ్, రాజు, చైతన్య రెడ్డి, హమ్మద్, నారాయణ, యాదగిరి,, 95 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీల్లో క్రిమిలేర్ అమలు చేయాలి

- దండోరా ధర్మ దీక్ష" విజయవంతం
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రజా సంఘాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నగరనిజం న్యూ స్)ఎస్సీల్లో క్రిమిలేర్ అమలు చేయాలని చేపట్టిన దండోరా ధర్మ దీక్షకు విశేష మద్దతు లభించిది. మాదిగ సంఘాల మహాకూటమి, మాలా మాదిగల ఉపకులాల ఐక్య మండలి, , భారతీయ ప్రజాసంఘాల జేఏసీ, జై భీమ్ మహిళా విభాగం, బీసీ యువజన సంఘాల జేఏసీ, సంపూర్ణ మద్దతుతో క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ "దండోరా ధర్మ దీక్ష"నిర్వహించబడింది.ఈ డిమాండ్ల సాధన కోసం మంగళవారం దండోరా ధర్మ దీక్ష" విజయవంతంగా నిర్వహించబడింది. సుప్రీంకోర్టు ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రకటించడం హర్షించదగిన పరిణామం అని వారు కృతజ్ఞతలు తెలిపారుఈ సందర్భంగా క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమి లేయర్ అమలు చేయాలని,సుప్రీంకోర్టు 7 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు, అలాగే ఏకసభ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్రిమి లేయర్ రద్దు చేయాలని, తెలంగాణ మంత్రివర్గ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రస్తుత జనాభా గణాంకాల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ కోటాను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. క్రిమి లేయర్ ప్రయోజనాలు పేద ఎస్సీ వర్గాలకు ఎలా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎస్సీ రిజర్వేషన్ల ప్రయోజనాలను వంటి అత్యున్నత సర్వీసుల్లో ఉన్న కుటుంబాలు, అలాగే మంత్రుల కుటుంబాలే అధికంగా అనుభవిస్తున్నాయి. అయితే, ఎంతో వెనుకబడిన, అణగారిన ప్రజలు, ఇంకా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ కుటుంబాలు ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారన్నారు. క్రిమి లేయర్ విధానం అమలు చేయడం వల్ల పేద ఎస్సీ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లాభిస్తాయన్నారు. అధిక ఆదాయ వర్గాల ఎస్సీ కుటుంబాలకు కాకుండా, నిజంగా వెనుకబడిన వారికి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభిస్తుందని,అవకాశాల సమతుల్యత రిజర్వేషన్లను పదే పదే ఒకే కుటుంబాలు స్వాధీనం చేసుకోవడం నిరోధించి, పేద వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు, విద్యా, ఉద్యోగ అవకాశాలు నిజమైన అర్హులకు చేరేలా చేయడమే క్రిమి లేయర్ లక్ష్యమన్నారు. వాస్తవ హక్కుదారులకు రిజర్వేషన్ ప్రయోజనాలు:లి ఉన్నత స్థితిలో ఉన్న ఎస్సీ కుటుంబాలను రిజర్వేషన్ నుండి తప్పించి, కేవలం అర్హులైన పేదవారికి లభించేలా చేయడమే దీని ఉద్దేశం. కాబట్టి, లిక్రిమి లేయర్ విధానాన్ని వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ దీక్షలో పాల్గొని క్రాంతికర్ శ్రీ పోకల కిరణ్ మాదిగ సంపూర్ణ మద్దతు ప్రకటించినవారిలో భారతీయ ప్రజా సంఘాల ఛైర్మన్ గొల్లపల్లి దయానంద్ రావు ,మాదిగ మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,ఆరేపల్లి రాజేందర్ ,సమగర మోచీ రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణి ప్రేమ్ రాజ్ ,గ్రేటర్ హైదరాబాద్ మాదిగ సంఘాల కూటమి అధ్యక్షులు కొండ్రా రాజు ,కార్మిక సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ,ప్రముఖ వాగ్గేయకారులు, ప్రజా గాయకులు మాస్టర్ జీ ,ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు డా. కె. బి. శ్రీధర్ ,బీసీ యువజన సంఘాల నాయకులు , కొమ్మగాని రమేష్ ,జై భీమ్ మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి అంజని , చ. బాల్ రాజు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# కష్టపడితే ఉజ్వల భవిష్యత్తు

- శ్రీ మణికంఠ కళాశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్
- శ్రీ మణికంఠ జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం










నారాయణపేట,ఫిబ్రవరి 18 ( నగరనిజం ):చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదివి విద్యార్థులు తమ తమ భవిష్యత్ ను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని మరికల్ మణికంఠ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం జిన్నారం రోడ్డుకు ఉన్న సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో కళాశాలలో చదువుతున్న సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల స్థాయి నుండే భవిష్యత్తులో ఏ రంగంలో వారు రాణించడానికి అయినా ఇంటర్మీడియట్ పునాదిగా ఉంటుందని అన్నారు. పట్టుదల క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచిగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని తమ తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాము, కళాశాల డైరెక్టర్ టీఎల్.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ముస్తక్ అన్సారి (తక్కి) అధ్యాపకులు ఆంజనేయులు, రవి కుమార్, సిద్దు, శ్రీకాంత్ రెడ్డి, రఘు, మంజుల, శోభారాణి, స్వప్న, అనిత, బి.అనిత, యువక మండలి అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 32 సి.సి కెమెరాలు అందించిన ధాత్రి నాథ్ గౌడ్



శేరిలింగంపల్లి నగర నిజం న్యూస్.. హాఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ గారు జనప్రియనగర్ కాలనీ ఫేజ్ 12 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు తన స్వంత నిధులు వెచ్చించి కాలనీలో దాదాపు 32 సి. సి కెమెరాలను ఫిట్ చేయించడం జరిగింది. మరియు ఈరోజు (17.02.25) శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో కలిసి ప్రారంభించడం జరిగింది.

ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మియాపూర్ జనప్రియనగర్ ఫేజ్ 1 ప్రెసిడెంట్ జయసూర్య,మల్లికార్జున్, సుధాకర్ దాస్, ఫేజ్ 2 ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జనప్రియ అపార్టుమెంట్స్ ఫేజ్ -1 ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి




మెదక్ బ్యూరో/సంగారెడ్డి జిల్లా. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జెడ్పి సీ.ఈ.ఓ జానకిరెడ్డి , అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లాలో వేసవి తాగునీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. తాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే అనేక చర్యలు అమలులో ఉన్నాయని, మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు నిర్వహించామని తెలిపారు. జహీరాబాద్, నారాయణఖేడ్ వంటి ఏరియాలలో ముఖ్యంగా వేసవి ప్రారంభమయ్యే దశలోనే తాగునీటి కొరత ఎదురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా, మోటార్లు, పైప్‌లైన్లు, హ్యాండ్‌పంపుల మరమ్మతులు చేపట్టడం, గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు సింగూరు ప్రాజెక్టు జలాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం తాగునీటి సరఫరా కోసం సింగూరు జలాలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు నీటి కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం ' వర్త్యవత్ రూప్లిబాయి '

- రూప్లీబాయి ప్రేమనురాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నందివనపర్తిలో వర్త్యవత్ రూప్లీబాయి మొదటి వర్ధంతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం ) : వర్త్యవత్ రూప్లీబాయి చూపించిన ప్రేమానురాగాలు, ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేనివని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్త్యవత్ రాజునాయక్ యొక్క తల్లి రూప్లీబాయి మొదటి వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరై ఆమె యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రూప్లీ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనంగా వర్త్యవత్ రూప్లీబాయి నిలిచిందని అన్నారు. ప్రతి ఒక్కరితో ఎంతో ప్రేమతో ఆప్యాయతతో మెలిగేదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో చిరునవ్వుతో పలకరించేదని గుర్తు చేశారు. మాపై ఆమె చూపించిన ప్రేమానురాగాలు ఎప్పటికీ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. రూప్లీబాయి మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఆమె భౌతికంగా దూరమైన ఆమె సేవలు మాత్రం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని చెప్పారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాజునాయక్ ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ పి.కృపేష్, మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, తక్కళ్ళపల్లి మాజీ సర్పంచ్ జగదీష్, బీఆర్ఎస్ నాయకులు, బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతను పెంచుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: 18 ఫిబ్రవరి-2025.మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా కామారెడ్డి , సిద్దిపేట జిల్లాలకుకేటాయించడం జరిగింది. పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ రెవిన్యూ ఉద్యోగులను ఉద్దేశించి పలు సూచన చేస్తూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని వృత్తినే దైవంగా భావించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో 04 జిల్లాలో వివిధ కార్యాలయంలో పనిచేస్తున్న 11 మందికి జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి లభించగా, కామారెడ్డి సిద్దిపేట జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ పదోన్నతి పొందిన ఉద్యోగులు ఉన్నారు.

# అంతర్గత మార్కులు నమోదు పరిశీలన

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్





నారాయణపేట,ఫిబ్రవరి 18, ( నగర నిజం): మార్చి 22 తేదీ నుండి జరగబోయే పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు హిందీ ఆంగ్లము గణిత శాస్త్రము భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రం సాంఘిక శాస్త్రము ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేయడం జరుగుతుందిఈనెల 21 నుంచి ఆన్లైన్లో మార్కుల నమోదు చేయవలసి ఉంటుంది ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరిగింది . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా మార్కులను పరిశీలించడం జరిగిందిఈ కార్యక్రమంలో అంతర్గత మార్కుల నమోదు బృందం పి సత్యనారాయణ సింగ్ రాధాకృష్ణ సల్మాన్ రాజ్ ఉన్నారు ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయురాలు భారతి విజయ మధుసూదన్ భాను ప్రకాష్ నిర్మల ప్రతాప్ నరసింహ శశిరేఖ మంగళ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం నారాయణపేట పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట, ఫిబ్రవరి 18, ( నగర నిజం ): నారాయణపేట జిల్లా కేంద్రానికి ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మంగళవారం నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సీఎం హెలికాప్టర్ స్థలాన్ని పరిశీలించారు.

# కాట్రేవ్ పల్లి గ్రామంలో పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూముల సర్వే పనుల పరిశీలన

**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



నారాయణపేట,ఫిబ్రవరి 18, ( నగరనిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని కాట్రేవ్ పల్లి గ్రామంలో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూముల సర్వే పనులను పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని కలిసిన కార్యకర్తలు



నారాయణపేట,ఫిబ్రవరి 18, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి గారిని మంగళవారం మరికల్, ధన్వాడ మండలాల వివిధ గ్రామాల కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.పార్టీస్థితిగతులపై చర్చించడం జరిగింది.

# షీల్డ్-2025

## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ కాన్క్లేవ్ ఘనంగా ప్రారంభం




హైదరాబాద్, ఫిబ్రవరి 18, (నగరనిజం) : తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో , సైబరాబాద్ పోలీసు విభాగం మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన 2025, రాష్ట్రంలోని ప్రీమియర్ సైబర్ సెక్యూరిటీ కాన్క్లేవ్‌ను ఘనంగా ప్రారంభించారు. హైటెక్ సిటీ, హైదరాబాద్లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా శ్రీ దాసోజు శ్రీధర్ బాబు, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి పాల్గొన్నారు. అలాగే శ్రీ రవి గుప్తా, ఐపీఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హోం డిపార్ట్‌మెంట్, తెలంగాణ, డాక్టర్ జితేందర్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ, స్మితా శిఖా గోయల్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ డైరెక్టర్, , శ్రీ అవినాష్ మోహంతి, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఛైర్మన్, శ్రీ రమేశ్ కాజా, జనరల్ సెక్రటరీ, పాల్గొన్నారు.

**• 900 మంది ప్రతినిధులతో సైబర్ భద్రతపై చర్చలు**

ఈ రెండు రోజుల కాన్క్లేవ్‌కు 900 మంది ప్రతినిధులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుండి పోలీస్ అధికారులు, ఐటీ రంగ నిపుణులు, టెలికాం, డిఫెన్స్, పబ్లిక్ పాలసీ రంగాల ప్రతినిధులు, అంతర్జాతీయ టెక్ కంపెనీల ప్రతినిధులు, స్టార్టప్‌లు, విద్యార్థులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సైబర్ భద్రతపై చైతన్యం పెంచేలా ప్రత్యక్ష ప్రసారం ద్వారా కాన్క్లేవ్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, కార్యాలయం, మరియు ఒక అదనపు సమావేశ మందిరం లలో ప్రత్యక్ష ప్రసారం చేశారు.

**• సైబర్ భద్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సీఎం రేవంత్ రెడ్డి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ డిజిటల్ మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని, దీనికి అనుగుణంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడం అత్యంత కీలకం అని తెలిపారు. సైబర్ రక్షణ చర్యల్లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది అని హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసిన సెంట్రలైజ్డ్ సైబర్ క్రైమ్ పోర్టల్‌ను 27 రాష్ట్రాలు ఉపయోగిస్తున్నాయి అని వెల్లడించారు. 2024లో 18,000 సైబర్ నేరాల బాధితులకు ?183 కోట్ల నష్ట పరిహారం తిరిగి అందించడం రాష్ట్ర పోలీస్ శాఖ గొప్ప విజయమని తెలిపారు.

**• తెలంగాణ సైబర్ డిఫెన్స్ సెంటర్ ఏర్పాటు**

తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీ దాసోజు శ్రీధర్ బాబు మాట్లాడుతూ సైబర్ భద్రతను మరింత పరిపుష్టం చేయడానికి "తెలంగాణ సైబర్ డిఫెన్స్ సెంటర్" ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ప్రభుత్వ సంస్థలు, పోలీస్ విభాగాలను సైబర్ దాడుల నుంచి రక్షించేందుకు కేంద్రీకృతంగా పని చేయనుంది. శ్రీ రవి గుప్తా, ఐపీఎస్, డాక్టర్ జితేందర్, ఐపీఎస్, శ్రీ అవినాష్ మోహంతి, ఐపీఎస్ లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లాక్‌చైన్, క్లౌడ్ సెక్యూరిటీ, డీప్ ఫేక్ లాంటి సైబర్ ముప్పులను ఎదుర్కొనడానికి సమగ్ర రక్షణ చర్యలు తీసుకోవడం ఎంతగానో అవసరమని తెలిపారు.

**• ముఖ్యమంత్రి చేతుల మీదుగా సైబర్ డిఫెన్స్ కేంద్రాల ప్రారంభం**

సైబర్ ఫ్యూషన్ సెంటర్ సైబర్ ప్రొటెక్షన్ యూనిట్ , సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. వీటి ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్, సైబర్ ఘటనలపై వేగంగా స్పందించడం, ప్రభుత్వ సంస్థల భద్రతను మరింత బలోపేతం చేయడం సాధ్యమవుతుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

**• టెక్నాలజీ ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రత్యేక ఆకర్షణ**

ఈ కాన్క్లేవ్‌లో "టెక్నాలజీ ఎక్స్‌పీరియన్స్ జోన్ ' ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. ఇందులో ఆధారిత సైబర్ భద్రతా వ్యవస్థలు, డిజిటల్ ఫోరెన్సిక్స్, న్యూరల్ నెట్‌వర్క్ ఫేస్ రికగ్నిషన్, పేమెంట్ ఫ్రాడ్ రక్షణ, ఆధారిత సైబర్ భద్రతా శిక్షణ వంటి అంశాలు ప్రదర్శనకు ఉంచారు. 2025 ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైబర్ భద్రతా నిపుణులు, ప్రభుత్వాలు, పరిశ్రమలతో కలిసి పని చేసే అవకాశం లభించనుంది. ఈ కాన్క్లేవ్ భవిష్యత్ సైబర్ భద్రతా వ్యూహాలను రూపొందించడంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది.

# ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం

- **ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**
- **పోలీస్ ఆదేశానుసారం చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట ఏసిపి మధు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.**
- **నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.**



మెదక్ బ్యూరో/నగర నిజం: సిద్దిపేట కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రజలను ఉద్దేశించి సిద్దిపేట ఏసీపీ మధు మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్-(32), ఆటో ఒకటి, సీజ్ చేయడం జరిగింది వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు. రెండు బెల్ట్ షాపులపై రైడ్ చేసి 16 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకోవడం జరిగింది వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు.గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే NCRP. పోర్టల్ (www.cybercrime.gov.in) ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ,భూంపల్లి ఎస్ఐ హరీష్, మిరుదొడ్డి ఎస్ఐ పరశు రామ్‌రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి ఆలయ సమీపంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం. మార్చి 18 నూతన కమిటీ ఏర్పాటు




మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ గ్రామంలోని స్థానిక చెరువు కట్ట హనుమాన్ దేవాలయం నందు బ్రాహ్మణ సంఘ మెదక్ జిల్లా ఎన్నికల సన్నాక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది మార్చి 18 మంగళవారం నాడు జిల్లా ఎన్నికలు తూప్రాన్ లో నిర్వహిస్తున్నట్టు సమావేశంలో తీర్మానించుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో మెదక్ నర్సాపూర్, గజ్వేల్ నియోజకవర్గం తాలూకా తూప్రాన్ డివిజన్ బాధ్యులు డివిజన్ అధ్యక్షులు ఆత్రేయ శర్మ, హరిప్రసాద్ శర్మ లింగమూర్తి శర్మ మరియు బ్రాహ్మణ సంగం పెద్దలు రాజేశ్వర శర్మ, సోమయాజుల రవీంద్ర శర్మ, ఉదయ్ శర్మ, మధు, శ్రీ శర్మ తూప్రాన్ స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

- **పేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**
- **పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్.**



నారాయణపేట,ఫిబ్రవరి 18, ( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారు, ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తో కలిసి హాజరైయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్-51, నాన్ గ్రేవ్-09, రేప్ కేసులు-11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు, కలెక్టర్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కోసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేకును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుంది అని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న ఉండాలని భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ రషీద్, భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్ఐ సునిత, కోఆర్డినేటర్ ప్రమీల, దేవి, డి సి పి యు తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ నుండి రమాదేవి, కవిత సిడబ్ల్యూసి నుండి కమల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో 25వ వార్డు ప్రజల తాగునీటి కోసం బోర్ వేయించిన

- **బిఆర్ఎస్ పార్టీ 25వ వార్డు ఇంచార్జ్ నాయకుడు మహమ్మద్ ఇజాజ్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18::: వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్ 25వ వార్డులోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు మహమ్మద్ ఇజాజ్ తన సొంత డబ్బులతో బోరు వేయించి ప్రజల దాహార్తిని తీర్చాడు. ఈ సందర్భంగా యువ నాయకుడు మాట్లాడుతూ తాగునీటి కోసం 25వ వార్డు ప్రజలు అల్లాడుతున్న కూడా అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ క్రమంలో వార్డు ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత డబ్బులతో బోర్ వేయించి ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మహమ్మద్ ఇజాజ్, మహమ్మద్ జలీల్ ఖురేషి, వడిచర్ల పరమేష్, మహమ్మద్ ఖలీల్ ఖురేషి, అజయ్, మహమ్మద్ వాహిద్, మహమ్మద్ బాబా, వార్డు పెద్దలు, ప్రజలు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా టియుడబ్ల్యూజే 2025,సం, డైరీ ఆవిష్కరణ



మేడ్చల్ జనవరి 18(నగర నిజం) మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మంగళవారం రోజు టియుడబ్ల్యూజే 2025వ సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్,కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర దాడుల నిరోధక కమిటీ సభ్యులు జె.కె హరినాథ్,జిల్లా నాయకులు రాములు, ప్రసాద్,మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, జర్నలిస్టులు,శేషారెడ్డి,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్‌లో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ :మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఘనంగా నిర్వహించారు లంబడి ఐక్య వేదిక జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ వేడుకలు ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా హాజరైన మునిసిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి గజ్వేల్ మెదక్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ ,ఇంజనీర్ డివిజన్ ఆఫీసర్ చంద్రం పాల్గొన్నారు కార్యక్రమానికి మునిసిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే మున్సిపల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు శోభాయాత్ర నిర్వహించారు ఇరిగేషన్ డిఈ చంద్రం నాయక్ మాట్లాడుతూ సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఒక బంజారా జాతికే కాకుండా యావత్ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ సేవాలాల్ మహారాజ్ ఎప్పుడు ప్రజల సంక్షేమ కోరుకున్నారని ఆయన మార్గంలో నడుచుకుంటామని తెలిపారు లంబాడి ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు జయపాల్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేశ ఆర్థిక వ్యవస్థను స్వాతంత్రం రాకముందే ఊహించారని అలాగే దేశ రక్షణ కోసం ఎంతో కార్యక్రమాలు చేశారని ఒక బంజారా జాతికే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పాటుపడాలని ఒక బంజారా జాతి మంచి మార్గంలో నడవాలని చెడుకు దూరం ఉండి అడవి నుండి వీడి పట్టణాలలో ఉండాలని చదువుల్లో రాణించాలని మంచి స్థాయికి బంజారా జాతి లేదుగాలని కోరేవారిని అలాగే ఆయన అడుగుజాడలో నేను నడుచుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కిషన్ నాయక్, మాజీ డిఆర్డిఏ ఆఫీసర్ కిషన్ లాల్ నాయక్ సర్వేర్ భాస్కర్ బిక్కు నాయక్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ అకౌంటెంట్ తూప్రాన్ మునిసిపల్ నరేష్ నాయక్ వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ లైన్ మాన్ భాస్కర్ మహేందర్ శ్రీధర్ నాయక్ రాజు స్వామి అనిల్ పరశురాం , మల్లికార్జున గౌడ్ జానకిరామ్ శివా నాయక్ తాండ మహిళలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మైనింగ్ ఇంజినీర్ల అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ జాతీయ సదస్సు విజయవంతంగా ముగింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 15, (నగరనిజం): మైనింగ్ ఇంజినీర్ల అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎమ్ఈఏఐ), హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మైనింగ్ ది మినరల్స్: ఆత్మనిర్భర్ వికసిత్ భారత్ 2047 వైపు ముందడుగు" జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో మైనింగ్ రంగ భవిష్యత్, విధాన పరమైన మార్పులు, సాంకేతిక పురోగమనాలు, మరియు స్థిరమైన మైనింగ్ విధానాలపై సమగ్ర చర్చలు జరిగాయి.

**● వాలెడిక్టరీ సెషన్ ముఖ్యాంశాలు:**
సదస్సు ముగింపు కార్యక్రమానికి వి. సురేష్, డైరెక్టర్ (కమర్షియల్), ఎన్ఎమ్డీసీ లిమిటెడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్. బాలరాం, ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎస్సీసీఎల్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు: బి. విశ్వనాథ్, ఐఆర్ఎస్ఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, ఎన్ఎమ్డీసీ లిమిటెడ్ బి. సురేందర్ మోహన్, మాజీ సిఎండి, ఎన్ఎల్సి ఇండియా లిమిటెడ్ ఏ.కె. శుక్లా, మాజీ సిఎండి, హెచ్సిఎల్ పి. కె. సత్పతి, మాజీ డైరెక్టర్ (ప్రొడక్షన్), ఎన్ఎమ్డీసీ లిమిటెడ్

**● సదస్సులో చర్చించిన ముఖ్యమైన అంశాలు:**
ఎమ్ఎమ్డిఆర్ చట్ట సవరణల ప్రభావం, రాయల్టీ నిర్మాణంలో మార్పులు, చిన్న మినరల్స్ తవ్వకం, మరియు మైనింగ్ రంగ భవిష్యత్ విధానాలపై ప్రబుద్ధుల సమాలోచనలు. టెక్నికల్ సెషన్లలో తక్కువ శ్రేణి ఖనిజాలను వినియోగంలోకి తేవడం, తక్కువ గ్రేడ్ ఐరన్ ఓర్స్ అం మోనియా బెనిఫిషియేషన్ వంటి అంశాలపై పరిశోధనలు. "గ్రీన్ ఫ్లేషన్" అంటే పచ్చదనం కోసం వస్తున్న నూతన సవాళ్లు మరియు ధరల పెరుగుదలపై చర్చ. దిగువ ఖనిజాలను ప్రాధాన్యతగా తీసుకోవడం, ముఖ్యంగా లిథియం, నికెల్, కొబాల్ట్ వంటి ఖనిజాలను స్వదేశీంగా పరిశోధించేందుకు చర్యలు. ఆటోమేషన్, ఏఐ ఆధారిత మైనింగ్ సాంకేతికతలు వినియోగించడం ద్వారా ఉత్పాదకతను పెంచడం.

**● ప్రముఖుల ప్రసంగాలు:**
వి. సురేష్ (డైరెక్టర్, కమర్షియల్, ఎన్ఎమ్డీసీ లిమిటెడ్): "భారత మైనింగ్ రంగం దేశ ఆర్థిక ప్రగతికి మూలస్తంభంగా ఉంది. స్థిరమైన మైనింగ్, సాంకేతిక పురోగతి, నైపుణ్య అభివృద్ధి, విధాన పరమైన సంస్కరణలు, గ్లోబల్ భాగస్వామ్యాలు భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి." ఎన్. బాలరాం (ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎస్సీసీఎల్): "దేశీయ మైనింగ్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండా ఉండటం, ఆర్థిక ప్రగతికి తోడ్పడటం అవసరం." ఏ. కె. శుక్లా (మాజీ సిఎండి, హెచ్సిఎల్): "భవిష్యత్ మైనింగ్ కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, పర్యావరణ బాధ్యత, సామాజిక బాధ్యతను కూడ కలిగి ఉండాలి."

**● అవార్డు ప్రదానం:**
ఎమ్ఈఏఐ హైదరాబాద్ చాప్టర్ లేట్ ఎస్. కె. వర్మ, పి. కె. సత్పతి, ఏ. కె. శుక్లా, బి. రామ్ మోహన్, వి. బాలకోటి రెడ్డి లను మైనింగ్ రంగానికి చేసిన అద్భుత సేవలకు గుర్తింపుగా సత్కరించింది.

**● జాతీయ సదస్సులో కీలక ప్రతిపాదనలు:**
సస్టైనబుల్ మైనింగ్ ప్రాక్టీసెస్ పర్యావరణ అనుకూలతతో మైనింగ్, పునరుద్ధరణ భూసంస్కరణ చేపట్టడం. సాంకేతిక అభివృద్ధి ఆటోమేషన్, ఏఐ, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి నూతన పరిజ్ఞానాల ద్వారా సమర్థత పెంచడం. నైపుణ్య అభివృద్ధి మైనింగ్ రంగంలో యువతను ఆకర్షించి, ఆధునిక శిక్షణా కార్యక్రమాలు అందించడం. విధాన పరమైన సంస్కరణలు అనుమతులు సరళీకృతం చేయడం, పారదర్శక విధానాలు అమలు చేయడం. అంతర్జాతీయ భాగస్వామ్యాలు గ్లోబల్ మార్కెట్‌లో భారత స్థానం పెంచేందుకు వ్యూహాత్మకమైన మైనరల్ సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయడం.

**● ముగింపు:**
ఈ జాతీయ సదస్సు భారత మైనింగ్ రంగాన్ని వికసిత్ భారత్ 2047 దిశగా నడిపించేందుకు కీలక మార్గదర్శకాన్ని అందించింది. భారత మైనింగ్ పరిశ్రమ స్థిరమైన, ఆత్మనిర్భరమైన, మరియు గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి ప్రభుత్వం, పరిశ్రమ నాయకులు, శాస్త్రవేత్తలు, మరియు విద్యావేత్తల సహకారం అవసరం.

# ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**● ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు యాదిరెడ్డి**

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా నిరసన**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం) : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూఎఫ్ అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ఉచిత బస్ పాస్, పెన్షన్, ఆరోగ్య శ్రీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని, ఉద్యమకారుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క నాయకుడికి సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులు నాటి నుండి నేటి వరకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులను సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు విష్ణువర్ధన్, అశోక్, రాజ్ కుమార్, రవీందర్, భాస్కర్, జితేందర్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల విద్యాధికారి కి సన్మానం



కొల్లాపూర్ ఫిబ్రవరి 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలానికి నూతనంగా విచ్చేసిన మండల విద్యాధికారి బి శ్రీనివాసులు ని మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జమ్మాపూర్ గ్రామస్తులు. ఈ సందర్భంగా పలువురు సినీ గ్రామస్తులు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సెన్ని నాగేంద్రం,సురేష్ శెట్టి, మాజీ సర్పంచ్ వంగూరు భాస్కర్ రెడ్డి , బాలపీరు, సత్యం గౌడ్, ఎర్రం చంద్రయ్య, ఎర్రం రాములు,రాముడు, నాగయ్య ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మాపూర్‌కు బస్సుసౌకర్యం కలిపించినందుకు డిఎంకు కృతజ్ఞతలు



కొల్లాపూర్ ఫిబ్రవరి 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామానికి గ్రామానికి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం తో రెగ్యులర్ బస్సును కేటాయించిన సందర్భంగా డిఎం కి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ జెడ్పిటిసి సభ్యులు కేతేపల్లి రవి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావకి గ్రామం తరపున ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ అభిమానులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవి, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, ఎర్రం చంద్రయ్య, ఎర్రం రాములు, మల్లెపు గోవిందు, శ్రీను రాములు, రాముడు, నాగయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**● అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**● స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**● కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**



రంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( నగరనిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేశంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందుతాయని చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. నిరుపేదలకు అన్యాయం జరగకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆ దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలను ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఆమె పిలుపునిచ్చారు.

# పదవతరగతి జీవితంలో ఎదగడానికి తొలిమెట్టు :మండల విద్యాధికారి



కొల్లాపూర్ ఫిబ్రవరి 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రంన్ నాగేంద్రం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం చిక్కెపల్లి ని సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో రాబోవు టెన్త్ క్లాస్ బోర్డ్ ఎగ్జామ్స్ పై మాట్లాడటం జరిగింది. పదవ తరగతి జీవితంలో కీలక దశఅని, ఇక్కడ సాధించే విజయం మీ భావి జీవితాన్ని నిర్దేశిస్తుందని చెప్పడం జరిగింది. పరీక్షలు సమర్పిస్తున్న నేపథ్యంలో సమయాన్ని వృధా చేయకుండా ప్రతి క్షణం వినియోగించుకొని మంచి ఫలితాన్ని సాధించి కుటుంబం, పాఠశాల, మండలం గర్వపడే విధంగా ఫలితాలు సాధించాలని కోరడం జరిగింది. అనంతరం విద్యార్థులందరికీ ప్రముఖ రచయిత సైకాలజిస్ట్ యండమూరి వీరేంద్రనాథ్ రచించిన "టాప్ ర్యాంకు నూరు సూత్రాలు" అనే పుస్తకాలను అందరికీ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆ పుస్తకాల్లోని అంశాలను చదివి అర్థం చేసుకొని, ఆచరించి, ఉత్తమ ఫలితాన్ని సాధించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శివయ్య, ఉపాధ్యాయ బృందం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల పదవి కాలాన్ని పొడిగించడం అభినందనీయం

**● రాష్ట్ర టీజీకాబ్ ఛైర్మన్ రవీందర్ రావు, వైస్ ఛైర్మన్ సత్తయ్య**

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టీజీకాబ్ పాలకవర్గ సభ్యులు**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం) : డీసీసీబీ, సహకార సంఘాల పదవి కాలాన్ని మరో 6 నెలలు పొడిగించడం అభినందనీయమని రాష్ట్ర టీజీకాబ్ ఛైర్మన్ రవీందర్ రావు, వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ మేరకు టీజీకాబ్ పాలకవర్గ సభ్యులు, డీసీసీబీ ఛైర్మన్లు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కొండూరు జానారెడ్డి, తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలాలూ అందజేసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుకు ఆర్థిక సహకారాన్ని అందించి, రైతు సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతన్నలు బాగుండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలని, రైతన్నలకు వెన్నుదన్నుగా నిలవాలని సీఎం రేవంత్ రెడ్డి పాలకవర్గ సభ్యులకు సూచించారు. అదేవిధంగా డీసీసీబీ, సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్లు దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భో జ రెడ్డి, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పి.రాజ్ కుమార్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం ) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ మంగళవారం ఎర్రవెల్లి తన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల్లం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మళ్ళీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని కేసిఆర్ తో ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, ఆ దిశగా అడుగులు వేయాలని కేసిఆర్ సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసాలను అడుగడుగునా ప్రజల్లో ఎండగట్టాలని సూచించారూ. తనపై ఎంతో అభిమానంతో వచ్చిన పి.రాజ్ కుమార్ ను ఆయన అభినందించారు. కేసిఆర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నేతలు, తదితరులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**● రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం ) : విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండల సమీపంలోని వినోభనగర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట రూంను, వాష్ రూమ్స్, బెడ్ రూమ్స్, హాస్టల్ గదులు, తదితర పరిసరాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్ గదులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. విద్యార్థులకు త్రాగునీరు నిత్యం అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. విద్యార్థుల పట్ల సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, శైలజ, సిబ్బంది, తదితరులున్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18 ( నగరనిజం ) : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ, నక్కర్తమేడిపల్లి గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్ళి ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలంతా ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎండాకాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొలతల ప్రకారం పనిచేయాలన్నారు. ఉదయంపూట మాత్రమే పనిచేయాలన్నారు. ఎండాకాలంలో పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అనంతరం నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు. ఎండాకాలం దృష్ట్యా ఎండిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు సంరక్షించాల్సిన బాధ్యత సిబ్బందిదేనని సూచించారు. మొక్కల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏపీవో లింగయ్య, తదితరులున్నారు.

# ఆత్మగౌరవ సభకు తరలి వెళ్ళిన ఆర్ఎంపీ డాక్టర్లు




మహేశ్వరం ఫిబ్రవరి 18 (నగరనిజం)గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ నగరంలోని ఇందిరా పార్క్ సమీపంలో జరిగింది గ్రామీణ వైద్యులకు మద్దతుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం నుండి గ్రామీణ వైద్యులు భారిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాండురంగయ్య రాజేష్, బాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా నర్సంపేటలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి తల్లికి నివాళులు



వరంగల్ /నగరనిజం: వరంగల్ జిల్లా నర్సంపేటలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి తల్లి సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు హాజరై నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, గుర్రం చెన్నకేశవ రెడ్డి, గోగుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. వారు రాణి రుద్రమదేవి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అంతకుముందు, బీజేపీ నాయకులు రుద్రమదేవి తల్లి చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె సేవలను స్మరించుకుని, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు ,పాల్గొన్నారు.

# బాల్కొండలో బీజేపీ మండల్ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం



మోర్తాడ్, ఫిబ్రవరి 18(నగరనిజం): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలో బీజేపీ మండల్ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్-అదిలాబాద్-మెదక్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డి చిన్నమైల్ కు మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, బీజేపీ అభ్యర్థి విజయమే రాష్ట్రంలో అభివృద్ధికి దారి తీస్తుందని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్లికార్జున్, మోర్తాడ్ మండల అధ్యక్షుడు నరేష్, బి.యన్. రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి, నాయకులు కిషోర్ సహా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నగర్ కాలనీ ,కమ్యూనిటీ హాల్లో శ్రీ వినాయక నగర్ ,సీనియర్ సిటిజన్ సోసైటీ ఆధ్వర్యంలో ఆసరా సర్కిల్ 3 హయత్ నగర్ ఆత్మీయ సమ్మేళనం



హయత్ నగర్/ నగర నిజం: హయత్ నగర్ డివిజన్ వినాయక నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ వినాయక నగర్ సీనియర్ సిటిజన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆసరా సర్కిల్ 3 హయత్ నగర్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సీనియర్ సిటిజన్స్ సొసైటీ కమిటీ సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన వారికి ఘనంగా సత్కరించడం జరిగింది. హరిశంకర్, రాములు అనే ఇద్దరు కవులను సైతం ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి తమకు హామీ ఇచ్చారని తెలిపారు,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.కళ్లెం బ్రదర్స్ కమ్యూనిటీ హాల్ను ఏసీ హాల్ గా మార్చినందుకు వారికి కృతజ్ఞత తెలియజేశారు.కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ సిటిజన్స్ కోసం భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల వెంకటరెడ్డి, రాజారావు, ప్రధాన కార్యదర్శి టి. కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శి పి. రామచంద్రారెడ్డి,కోశాధికారి పి. సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి కాశీం గౌడ్, రాములు ,విజయ్ చందర్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, సదానందం, నరసింహారెడ్డి ,వీరేశం, గౌరవ సలహాదారులు జగన్మోహన్రావు, మధుసూదన్ రెడ్డి, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి,

## రామలింగేశ్వరస్వామి దర్శనానికి ఆన్లైన్ వెబ్సైట్ ప్రారంభించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి .





మేడ్చల్ మల్కాజిగిరి/నగరనిజం: మేడ్చల్ మల్కాజిగిరి మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్క రించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు, తర్వాత రోజుల్లో సైతం భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా చూడాల్సిందిగా సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్దులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే గుట్ట కింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిఫ్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ వెబ్సైట్నుఅదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.






Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE